శివోపాసన మంత్రమ్

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గాంతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

శివోపాసన మంత్రము

ఓం నిధనపతయే నమః । ఓం నిధనపతాంతికాయ నమః ।
ఓం ఊర్ధ్వాయ నమః । ఓం ఊర్ధ్వలింగాయ నమః ।
ఓం హిరణ్యాయ నమః । ఓం హిరణ్యలింగాయ నమః ।
ఓం సువర్ణాయ నమః । ఓం సువర్ణలింగాయ నమః ।
ఓం దివ్యాయ నమః । ఓం దివ్యలింగాయ నమః ।
ఓం భవాయ నమః । ఓం భవలింగాయ నమః ।
ఓం శర్వాయ నమః । ఓం శర్వలింగాయ నమః ।
ఓం శివాయ నమః । ఓం శివలింగాయ నమః ।
ఓం జ్వలాయ నమః । ఓం జ్వలలింగాయ నమః ।
ఓం ఆత్మాయ నమః । ఓం ఆత్మలింగాయ నమః ।
ఓం పరమాయ నమః । ఓం పరమలింగాయ నమః ।

ఏతత్సోమస్య సూర్యస్య సర్వలింగగ్గ్ స్థాపయతి
పాణిమంత్రం పవిత్రమ్॥

కుబేరరూపము బహుధనపతికి, ధనపాలకుడు, భక్తులకు దగ్గరగ నుండువానికి, ఊర్ధ్వలోకములందు దేవతా స్వరూపునికి, దేవతలచే లింగరూపమున పూజింపబడువాడు, స్వర్ణరూపుడు, స్వర్ణలింగరూపుడు, రజతరూపుడు, రజతలింగాకారుడు, ద్యులోకసుఖరూపుడు, ఇంద్రాది స్థాపిత దివ్యలింగాకారుడు, సంసారరూపుడు, మనుష్య స్థాపిత లింగాకారుడు, సుఖమిచ్చువాడు, జ్యోతిర్మయుడు, నిఖిల జగదాత్మకుడు, గోప్యమైన బ్రహ్మకు జ్ఞాపకుడు, తనకన్న గొప్పవాడు లేనివాడు, విలీనమైన దానిని తెలుసుకొనువాడు, పరముడు అయిన శివునకు నమస్కారము. ఈ మంత్రముచే రస సువర్ణాది నిర్మిత లింగమును స్థాపింతురు. లింగము సర్వదేవతా కారణము. వేదవాక్యములు కలది. స్మరణ మాత్రమున పవిత్రము చేయును.

ఓం సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయ వై నమో నమః।
ఓం భవే భవే నాతిభవే భవస్వమామ్। భవోద్భవాయ నమః।

శాస్త్రాధికారులగు త్రైవర్ణికులకు జ్ఞానోత్పాదనకై మహాదేవ సంబంధి పంచముఖముల లోను **పశ్చిమముఖ ప్రతిపాదక మంత్రము**.

సద్యో జాతమను పేరుకల పశ్చిమ వక్త్రరూపుడగు పరమేశ్వరుని పొందుదును. ఈ సద్యోజాతునకు నమస్సు. ఓ సద్యోజాతుడా! నన్ను జన్మనిమిత్తునిగా ప్రేరేపించవలదు. మరి జన్మ రాహిత్య నిమిత్తమైన తత్త్వ జ్ఞానమునకు ప్రేరిపించుము. సంస్కారోద్ధారకునికి నమస్కారము.

ఓం వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమ శ్రేష్ఠాయ
నమో రుద్రాయ నమః కాలాయ నమః
కలవికరణాయ నమో బలవికరణాయ నమో
బలాయ నమో బలప్రమథనాయ నమ
సర్వ భూతదమనాయ నమో మనోన్మనాయ నమః॥

ఉత్తరవక్త్ర ప్రతిపాదక మంత్రము = సుందరము, ప్రకాశమానమును, సర్వజగదుత్పత్తికి మున్నున్నది, శ్రేష్టము, ప్రళయమున రోదన హేతువు, సర్వప్రాణి ఆయుఃక్షయ హేతువు, సుఖము నిచ్చునది, జగత్కర్త, రాక్షసుల బలక్షయము చేయునది, సర్వభూతములను శిక్షించునది, సర్వజ్ఞము, ఉత్కృష్టమునైన ఉత్తర వక్త్రమునకు నమస్కారము.

అఘోరేభ్యో థఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః।
సర్వేభ్య స్సర్వశర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్యః॥

దక్షిణవక్త్ర ప్రతిపాదక మంత్రము = సాత్త్వికము కావున శాన్తములు, రాజసములు కావున ఉగ్రములు. తామసములు కావున ఘోరతపములు అగు దక్షిణ వక్త్రరూప దేవతా విగ్రహములకు నమస్కారము. ఓ పరమేశ్వరా! నీ మూడు రకములైన రుద్రరూపములకు అన్ని దేశములందు, అన్ని కాలములందును నమస్కారము.

తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి।
తన్నో రుద్రః ప్రచోదయాత్॥

ప్రాగ్వక్త్ర ప్రతిపాదక మంత్రము = తత్పురుష నామకుడగు ప్రాగ్వక్త్ర దేవుని గురుశాస్త్ర ముఖమున తెలిసికొందుము. తెలిసికొని, ఈ మహాదేవుని ధ్యానింతుము. అందువలన రుద్రదేవుడు మమ్ము ధ్యాన జ్ఞానముల నిమిత్తము ప్రేరిపించుగాక.

ఈశాన - స్సర్వ - విద్యానా - మీశ్వర - స్సర్వ -
భూతానాం - బ్రహ్మాధిపతి - ర్బ్రహ్మణోధిపతి -
ర్బ్రహ్మ శివో మే అస్తు సదాశివోమ్॥

ఊర్ధ్వవక్త్ర ప్రతిపాదక మంత్రము = ఊర్ధ్వ వక్త్రుడగు మహాదేవుడు సర్వవిద్యలకు నియామకుడు - అఖిల ప్రాణులకు నియామకుడు - వేదములకు పాలకుడు - హిరణ్యగర్భుని కధిపతి - అట్టి బ్రహ్మయైన పరమాత్మ నన్ననుగ్రహించుటకు శాంతుడగుగాక! ఆ సదాశివుడే నేనగుదును.

నమో హిరణ్యబాహవే - హిరణ్యవర్ణాయ
హిరణ్యరూపాయ - హిరణ్యపతయేంబికా పతయ -
ఉమాపతయే - పశుపతయే నమో నమః॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

బ్రహ్మ మొదలు స్తంబపర్యంతము నున్న పశువులకు (ప్రాణులకు) పతియు, పార్వతీపతి, అంబికాపతి, నవనిధిపతి, తేజోమయుడు, వేదాక్షరోత్పాదకుడు, కనకాయమాన సర్వావయవుడునగు శివునకు నమస్కరించు చున్నాను.

ఋతగ్ంం సత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణ పింగలమ్।
ఊర్ధ్వ రేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమో నమః॥

పరబ్రహ్మ సత్యము – సత్యత్వము రెండు విధములు. వ్యావహారికము, పారమార్థికము – అని. హిరణ్యగర్భరూపమైన బ్రహ్మ వ్యావహారిక సత్యము – ఈ బ్రహ్మ పారమార్థిక సత్యము – ఆ బ్రహ్మ భక్తానుగ్రహమునకై ఉమామహేశ్వర రూపమున ఉన్నది. దక్షిణమున మహేశ్వరభాగము కృష్ణ వర్ణము – వామభాగము ఉమారూపము. పింగళ వర్ణము. – అతడు యోగశక్తిచే రేతస్సును బ్రహ్మరంధ్రమున ధారణ చేసినందున ఊర్ధ్వరేతుడు. త్రినయనుడు కాన విరూపాక్షుడు – సర్వ జగదాత్మకుడైన ఆ పురుషునికి నమస్కారము.

సర్వోవై రుద్ర స్తస్మై రుద్రాయ నమో అస్తు।
పురుషో వైరుద్ర – స్సన్మహో నమో నమః॥
విశ్వం భూతం భువనం చిత్రం బహుధా జాతం
జాయమానం చ యత్।
సర్వో హ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు ॥

ఏ పార్వతీ పతియైన రుద్రుడున్నాడో అతడే జీవరూపమున సర్వ శరీరములందు ప్రవేశించి యున్నాడు. ఆ సర్వాత్మకుడగు రుద్రునకు నమస్కారము. ప్రకృతి పురుషులలో జడాత్మికమైన ప్రకృతిని వదలి చిదాత్మకుడగు పురుషుడున్నాడే అతడే భక్తానుగ్రహమునకై రుద్రమూర్తి రూపమున ఉన్నాడు. ఆ సద్రూపమైన తేజస్సునకు మరి మరి నమస్కారము.

ఏ జడమైన విశ్వమున్నదో, చేతనమైన ప్రాణిజాతమున్నదో - చేతనా చేతన రూపమున విచిత్రమైన ఏ జగత్తున్నదో - అందు పుట్టినది, పుట్టుచున్నది అగు ఈ ప్రపంచమంతయు రుద్రుడే. తద్వ్యతిరిక్తముగా వాస్తవజగత్తు నిరూపించలేము. అట్టి సర్వాత్మకుడగు రుద్రునకు నమస్కారము.

కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్య సే।
వో చేమ శంతమగ్ం హృదే।
సర్వో - హ్యేష రుద్ర - స్తస్మై రుద్రాయ నమో అస్తు॥

ప్రశస్తుడైన రుద్రునికి, ప్రకృష్టమైన జ్ఞానయుక్తునికి, భక్తులకు కోరిక లిచ్చువానికి, స్తుతి యోగ్యునికి, హృదయవర్తియైన రుద్రునికి స్తుతిని పల్కుదుము. ఈ సర్వమును రుద్రుడే. అతనికి నమస్కారము అగు గాక!

ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)